# ఆధునిక భారతానికి 'డిజిటల్ ఇండియా 2.0' హంగులు..!

కరోనా మహమ్మారి దోబూచులాట తొలిగి పోయింది. అలల భయాలు, వైరస్ వేరియంట్ల బహుముఖీన విధ్వంస రచనలకు తెరలు పడ్డాయి. చమురు ధరలు చుక్కల్లో చేరాయి. ఉక్రెయిన్, రష్యాల యుద్ధ మేఘాలు పిడుగులను కురిపిస్తూనే ఉన్నాయి. అయినా భారతదేశం భవ్యంగా వెలుగులు చిమ్మడానికి, ప్రగతి పథంలో పరుగులిడడానికి ఉత్సాహపడుతూనే ఉన్నది. విశ్వం కరోనాతో గజగజ వణికిన వేళ కూడా, ఇండియా వైరస్ వైరి పోరులో ధైర్యంగా నిలబడి కరోనాను కట్టడి చేస్తూ సమగ్రాభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేస్తూనే ప్రపంచ దేశాలకు మార్గదర్శిలా సగర్వంగా నిలబడింది, వడివడిగా సాగుతోంది. అన్ని ప్రతికూలతల నడుమ అత్యంత వేగంగా 9.2 శాతం ఆర్థికాభివృద్ధిని నమోదు చేసుకుంటూ, 630 బిలియన్ డాలర్ల విదేశీ నిల్వలు, అదుపులో ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్/కార్పొరేట్ల ఆశాజనక ఫలితాలు, 93 శాతం అర్హులకు తొలి టీకా డోసు కరోనా టీకాలు అందించడం భారత్ సాధించిన ఓ అపూర్వ విజయమే.

## పియం గతిశక్తి స్వరూపం:

ఎంత ప్రగతి సాధించినా అధిక జనాభా కలిగిన భారతాన్ని బహు బాధలు వెంటాడుతూనే ఉన్నాయి. నిరుద్యోగం, పేదరికం, అవిద్య లాంటి సామాజిక అంశాలు దేశ ప్రగతికి అడ్డుపడుతూనే ఉన్నాయి. దేశంలో నిరుద్యోగ రేటు 7.2 శాతంగా అంచనా వేసినా వాస్తవం కడు ప్రమాదకర స్థాయిలోనే ఉందనేది నమ్మలేని నిజం అని నమ్మాలి. ఆధునిక భారత నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయి చేయు కలిపి నడవవలసి ఉంది. కేంద్ర ప్రతిపాదించిన 'పియం గతిశక్తి' పథకం మాధ్యమంగా మౌళిక వనరుల కల్పనలో భాగంగా రోడ్లు, రైల్వేలు, ఏయిర్ పోర్టులు, రాబోయే మూడేళ్లలో 100 మల్టీ-మోడల్ కార్గో టర్మినల్స్ వంటి వసతులను ఏర్పాటు చేస్తూ రవాణా వ్యవస్థను సరళతరం చేయనున్నారు. మల్టీ-మోడల్ కనెక్టివిటీ వేదికగా మారుమూల ప్రాంతాలకు కూడా రవాణా వసతులు కల్పిస్తూ ప్రయాణ సమయాన్ని తగ్గించనున్నారు. దేశవ్యాప్తంగా 400 వందేమాతరం రైళ్లు, 25,000 కిమీ నేషనల్ హైవే నెట్‌వర్క్‌లను ప్రవేశపెడుతున్నారు. వివిధ మంత్రిత్వశాఖల సమగ్రత (కాంప్రహెన్సివ్‌నెస్), ప్రాజెక్టుల ప్రాధాన్యతలు (ప్రియారిటైజేషన్), సర్వోత్తమీకరణం (ఆప్టిమైజేషన్), సమకాలీకరణ (సింక్రొనైజేషన్), విశ్లేషణాత్మకం (అనలిటికల్), క్రియాశీలత (డైనమిక్) అనబడే ఆరు 6 సూత్రాల ఆధారంగా పియం గతిశక్తిని శీఘ్రగతిన అమలు చేయనున్నారు.

## డిజిటల్ ఇండియా 2.0 స్వరూపం:

కేంద్ర ప్రభుత్వ జాబితాలో అధిక ప్రాధాన్యత పొందిన అంశంగా రెండవ దశ డిజిటల్ ఇండియా 2.0 ప్రస్తావించబడింది. జాతీయ డిజిటల్ గ్రంథాలయాలు, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ, ఈ-పాస్‌పోర్టులు, డిజిటల్ యూనివర్సిటీ, డిజిటల్ బ్యాంకింగ్, డ్రోన్ ఇన్ ఫార్మ్ సెక్టార్, డాటా స్టోరేజ్ సెంటర్, గ్రామాలకు బ్రాడ్‌బ్యాండ్/మెబైల్ ఇంటర్నెట్, చవకైన మెబైల్ చార్జిజర్జిస్, టల్ స్థిరాస్తి భూ రికార్డుల వివరాలు, 5జి స్పెక్ట్రమ్ వేలం, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ లాంటి పథకాలు దేశ డిజిటల్ సామర్థ్యంతో పాటు ఉద్యోగ విస్తరణలో ఎంతో దోహదపడతాయని ఆశిస్తున్నారు. దేశ జనాభాలో 50 శాతం పట్టణ ప్రాంతాల్లో నివసిస్తుండంతో పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం కూడా సముచితంగా ఉంది. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 1.5 లక్షల పోస్ట్ ఆఫీసులను కోర్ బ్యాంకింగ్ వ్యవస్థలుగా మారుతున్నాయి. 75-ఏండ్ల స్వాతంత్ర్య భారతంలోని 75 జిల్లాల్లో 75 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్లు వస్తున్నాయి. స్టార్టప్స్‌కు డ్రోన్ శక్తి ద్వారా టాక్స్ మినహాయింపులు పొడిగించడం కూడా జరిగింది. యంయస్‌యంఈ పోర్టల్స్ ద్వారా రుణ పెట్టుబడులను అందిస్తున్నారు. గ్రీన్ బాండ్లను విడుదల చేయడం, 5జీ సేవలను 2025 లోగా గ్రామాలకు అందుబాటులోకి తేవడానికి అంకురార్పణ జరిగి పోతోంది. యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ఈ-ప్రయోగశాలల ఏర్పాటు దిశగా డిజిటల్ యూనివర్సిటీ నిర్మాణం, నేషనల్ డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్‌లను ప్రతిపాదించడం హర్షదాయకం.

డిజిటల్ ఇండియా 2.0 ముందడుగుతో పాటు పియం గతిశక్తి పథకం ద్వారా సమగ్రాభివృద్ధి సాధ్యపడినప్పటికీ సామాజిక రంగాలైన విద్య, వైద్యం, పేదరిక నిర్మూలన లాంటి అంశాలకు తగిన కేటాయింపులు జరిగితేనే భారతదేశ భాగ్యం వికసిస్తుందనే విశ్వాసంతో పౌరసమాజం ఆశావహ దృష్టితో ఎదురుచూస్తున్నది.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# నెల రోజులపాటు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నిర్వహించిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:రైల్వే ఆస్తులు, ప్రయాణీకులు, వారుండే ప్రదేశం సంబంధిత అంశాల బాధ్యత రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కు అప్పగించారు. ఇవే కాకుండా జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇతర బాధ్యతలను కూడా ఆర్పీఎఫ్ కు ఇచ్చారు. దూరప్రాంతాల నుంచి మాదక ద్రవ్యాల రవాణాకు రైలు మార్గం ఎంచుకోవటానికే ప్రాధాన్యం ఇస్తారు. అందుకే భారత ప్రభుత్వం అసిస్టెంట్ సబ్ ఇన్స్ పెక్టర్, అంతకంటే ఎక్కువ హోదా ఉన్న అధికారులు తమ అధికారాలు ఉపయోగించి సోదాలు జరపటం ద్వారా మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకొని వాటిని రవాణా చేసేవారిని అరెస్ట్ చేయాలని ఆదేశించింది. 1984 నార్కోటి డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్ స్టాన్సెస్ యాక్ట్ కింద అరెస్ట్ చేసిన వారిని సంబంధిత అధికారులకు అప్పగించాలని కోరింది.

మానవ అక్రమ రవాణా .. ముఖ్యంగా మహిళలు, పిల్లలను లైంగిక కార్యకలాపాల కోసం, ఇళ్ళలో పనులకోశం, యాచక వృత్తికి, అవయవాల అమ్మకానికి, మాదక ద్రవ్యాల రవాణాకు, బలవంతపు శ్రమ దోపిడీకి వాడుకోవటం లాంటి నేరాలను అత్యంత హీనియమైన మానవ హక్కుల ఉల్లంఘనగా పరిగణిస్తున్నారు. మనుషుల పేదరికాన్ని ఆసరాగా చేసికొని ఇలాంటి దారుణాలకు ఒడిగడుతున్నారని గుర్తించారు. 2011 మే నెలలో భారత ప్రభుత్వం అంతర్జాతీయ వ్యవస్థీకృత నేరాల మీద ఐక్యరాజ్య సమితి ఒప్పందాన్ని ఆమోదించింది. అందులో మూడు అంశాలలో ఒకటి - మానవ అక్రమ రవాణాను నిరోధించటం.. ముఖ్యంగా మహిళలను, పిల్లలను రవాణా చేయటాన్ని అడ్డుకోవటం. ఆపరేషన్ ఆహత్ కింద బాధితులను గుర్తించి కాపాడటానికి ఆర్పీఎఫ్ కృషి చేస్తోంది.

దీనిమీద దృష్టి సారించే లక్ష్యంతో ఆర్పీఎఫ్ నెలరోజులపాటు ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా డ్రైవ్ చేపట్టింది. రాఈళ్ల ద్వారా మాదకద్రవ్యాల స్మగ్లింగ్ లో నిమగ్నమైన ముఠాలమీద దృష్టి పెట్టిమది. ఇందులో భాగంగా 88 కేసులను ఆర్పీ ఎఫ్ గుర్తించింది. 4.7 కోట్ల రూపాయల విలువ చేసే మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. మాదక ద్రవ్యాలను అమ్మే 83 మందిని అరెస్ట్ చేశారు. అదే సమయంలో అక్రమ రవాణాకు పాల్పడుతున్న 35 మంది బాలురు, 27 మంది బాలికలను కాపాడారు. వాళ్ళను రవాణా చేస్తున్న 19 మందిని కూడా అదుపులోకి తీసుకుని సంబంధిత అధికారులకు అప్పగించారు.

రైల్వేలు అనేక పనులను వెలుపలి ప్రైవేట్ సంస్థలకు, కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఈ కారణంగా చాలామంది వెలుపలి వారు రైల్వేతో కలిసి పని చేస్తున్నారు. అందువలన ఎప్పుడైనా ఇలాంటి వెలుపలి వారు అక్రమాలకు, నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినట్టు తేలితే వాళ్ళమీద కూడా కేసులు నమోదు చేస్తున్నారు.

ఆర్పీఎఫ్ లక్ష్య సాధన కోసం తీవ్రంగా కృషి చేస్తోంది. అదే సమయంలో రైల్వేలో కాంట్రాక్టు పనులు చేపట్టే వారి గత చరిత్రని కూలంకషంగా పరిశీలించే బాధ్యత కూడా సంబంధిత ప్రాంతాల పోలీసుల సాయంతో ఆర్పీఎఫ్ నెరవుతోంది. కాంట్రాక్టర్లు కూడా తప్పనిసరిగా పోలీస్ తనిఖీ పూర్తి చేసుకునేలా నిబంధనలు రూపొందించారు.

# బాధ్యతాయుతమైన సైబర్ అలవాట్లను ప్రోత్సహించడానికి క్వాడ్ సహకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:క్వాడ్ దేశాలలో సైబర్ భద్రతను మెరుగుపరచడానికి క్వాడ్ నేషన్స్ పబ్లిక్ క్యాంపెయిన్‌ను ప్రారంభిస్తోంది: క్వాడ్ సైబర్ ఛాలెంజ్. ఇండో-పసిఫిక్ మరియు వెలుపల ఉన్న ఇంటర్నెట్ వినియోగదారులను ఛాలెంజ్ (https://www.cyberchallenge.tech/) లో చేరడానికి ఆహ్వానిస్తున్నారు. తద్వారా సురక్షితమైన మరియు బాధ్యతాయుతమైన సైబర్ అలవాట్లను ఆచరిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నారు. వ్యక్తులు మరియు కమ్యూనిటీల సైబర్ సెక్యూరిటీ అవగాహన మరియు చర్యను బలోపేతం చేయడానికి, అలాగే ప్రతిచోటా ఆర్థిక వ్యవస్థలు మరియు వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చడానికి మరింత సురక్షితమైన మరియు స్థితిస్థాపకంగా ఉండే సైబర్ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి కొనసాగుతున్న క్వాడ్ ప్రయత్నాలను ఛాలెంజ్ ప్రతిబింబిస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇంటర్నెట్ వినియోగదారులు సైబర్ క్రైమ్ మరియు ఇతర హానికరమైన సైబర్ బెదిరింపులకు లక్ష్యాలు. వీటివల్ల ప్రతి సంవత్సరం ట్రిలియన్ డాలర్ల నష్టం జరుగుతోంది. అంతే కాకుండా ఇవి సున్నితమైన, వ్యక్తిగత డేటాను కాజేస్తాయి. సాధారణ నివారణ చర్యల ద్వారా అనేక సైబర్ దాడుల నుండి రక్షణ పొందవచ్చు. ఇంటర్నెట్ వినియోగదారులు మరియు ప్రొవైడర్లు కలిసి సైబర్ భద్రతను గణనీయంగా మెరుగుపరచడానికి చిన్న చిన్న చర్యలు తీసుకోవచ్చు. ఈ దశల్లో సాధారణ సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను ఇన్‌స్టాల్ చేయడం, బహుళ-కారకాల ప్రమాణీకరణ ద్వారా మెరుగైన గుర్తింపు తనిఖీలను ప్రారంభించడం, బలమైన మరియు క్రమం తప్పకుండా మార్చే పాస్‌ఫ్రేజ్‌లను ఉపయోగించడం మరియు ఫిషింగ్ వంటి సాధారణ ఆన్‌లైన్ స్కామ్‌లను ఎలా గుర్తించాలో తెలుసుకోవడం వంటివి ఇందులో ఉన్నాయి.

ఈ ఛాలెంజ్ వినియోగదారులందరికీ ప్రాథమిక సైబర్ భద్రత సమాచారం మరియు శిక్షణ వంటి వనరులను అందిస్తుంది. ఇందులో కార్పొరేషన్ల నుండి విద్యా సంస్థలు, చిన్న వ్యాపారాలు మరియు గ్రేడ్ స్కూల్ విద్యార్థుల నుండి వృద్ధుల వరకు పాల్గొనవచ్చు. ఏప్రిల్ 10న జరిగే కార్యక్రమాలతో ఇది ముగుస్తుంది. క్వాడ్ భాగస్వాములు ఆన్‌లైన్‌లో మరియు స్మార్ట్ పరికరాలను ఉపయోగిస్తున్నప్పుడు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన వనరులను ప్రతి ఒక్కరికి అందిచేందుకు కృషి చేస్తున్నారు. మరింత సురక్షితమైన, సమర్ధవంతమైన సైబర్‌స్పేస్‌ను పొందడానికి మీరు మరియు మీ సంస్థ ఏమి చేయగలదో తెలుసుకోండి. తద్వారా దేశాలు సమిష్టిగా సైబర్ దాడుల నుండి మెరుగ్గా రక్షించబడతాయి.

భారతదేశంలో ఈ కార్యక్రమం జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌తో నేషనల్ సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్ కార్యాలయం ద్వారా సమన్వయం చేయబడుతోంది.

# మార్చి 2 నుండి జగనన్న గోరుముద్దలో రాగిజావ..



అమరావతి, ఫిబ్రవరి 10:జగనన్న గోరుముద్ద మెనూలో రాగిజావ చేరింది. మార్చి 2వ తేదీ నుంచి శ్రీ సత్యసాయి ఛారిటబుల్ ట్రస్టు సహకారంతో విద్యార్థులకు అందించనున్నారు. ఈమేరకు గురువారం క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షం లో ఎంఓయూ చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకం ద్వారా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 44,392 స్కూళ్లలో 37,63,698 విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. రోజు వారీ అందిస్తున్న మెనూతో పాటు- పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడానికి వారంలో 5 రోజులు గుడ్లు, మూడు రోజులు బెల్లం, పల్లీ చిక్కీ ఇవ్వాలని నిర్దేశించామని బెల్లం, పల్లీ చిక్కీ ఇవ్వని రోజుల్లో పిల్లలకు తగినంత ఐరన్, కాల్షియం అందించేందుకు వీలుగా చిరుధాన్యాలను మధ్యాహ్న భోజన పథకంలో భాగం చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అందులో భాగంగానే జగనన్న గోరుముద్దలో రాగిజావ అందించేందుకు నిర్ణయం తీసుకు న్నట్లు చెప్పారు. రాగిజావను అద నంగా చేర్చడం ద్వారా మరింత పౌష్టిహాకారం పిల్లలకు అందుతుందన్నారు. కేవలం గోరుముద్ద కార్యక్రమానికి రూ.1700 కోట్లు- ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు.

ఖర్చు మూడు రెట్లు పెరిగింది

టీడీపీ ప్రభుత్వ హయాంలో కేవలం రూ.600 కోట్లు- మాత్రమే మధ్యాహ్న భోజన పథకానికి ఖర్చు పెడితే వైసీపీ హయాంలో ఆ ఖర్చు మూడు రెట్లు పెరిగిందని సీఎం చెప్పారు. విద్యారంగంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. అమ్మఒడి దగ్గర నుంచి నాడు- నేడు వరకు విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చామన్నారు. 6వతరగతి నుంచి ఆ పై తరగతుల్లో ప్రతి తరగతి గదిలో డిజిటిల్ స్క్రీన్ ఐఎఫ్‌పి ఏర్పాటు- చేస్తున్నామన్నారు. 30,230 తరగతి గదుల్లో ఈ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్(ఐఎఫ్‌పి)లను ఏర్పాటు- చేస్తున్నామని నాడు-నేడు తొలిదశ పూర్తి చేసుకున్న సుమారు 15వేల స్కూళ్లలో ఈ జూన్ నాటికి ఈ కా ం్ య ( క్ వ ా న ్ ప్రారంభించుకోబోతున్నట్లు చెప్పారు. నాడు -నేడులో ఆఖరు కాంపొనెంట్ 6వతరగతి ఆపై తరగతులను డిజిటలైజ్ చేసే కార్యక్రమం చేపట్టామని, అంతకంటే దిగువ తరగతుల వారికి స్మార్ట్ టీ-వీలు ఏర్పాటు- చ???స్తున్నట్లు చెప్పారు. వీటితో పాటు- పిల్లలకు విద్యాకానుక, గోరుముద్ద, ఇంగ్లిషు మీడియం, సీబీఎస్ఈ సిలబస్, బైలింగువల్ -టెక్ట్స్‌బుక్స్, 3వ తరగతి నుంచి సబ్జెక్ట్ టీ-చర్ల కాన్సెప్ట్, 8వతరగతి పిల్లలకు ట్యాబులు పంపిణీ వంటి అనేక విప్లవాత్మక కార్యక్రమాలు చేపడతున్నామని సీఎం జగన్ వివరించారు. పిల్లల కరిక్యులమ్‌ను బైజూస్ కం-టె-ంట్‌తో అనుసంధానం చేస్తూ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పిల్లల కోసం విద్యాదీవెన- 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ.20 వేల వరకు వసతి దీవెనను అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. విదేశీ విద్యా దీవెనను కూడా అమలు చేస్తున్నామని ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమ -50 కాలేజీలలో, 21 రకాల విభాగాలు, లేదా కోర్సులకు సంబంధించి సీట్లు- సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రూ.1.25 కోట్ల వరకు ఈ పథకం కింద ప్రభుత్వం అందిస్తోందన్నారు. మిగిలిన వారికి రూ.1 కోటి వరకు అందజేస్తున్నామని చెప్పారు. శుక్రవారం కళ్యాణమస్తు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఈ పథకంలో అర్హత పొందాలంటే కనీసం పదోతరగతి పాస్ కావాలనే నిబందన విధించినట్లు చెప్పారు. ఇవన్నీ విద్యాంగంలో గొప్ప మార్పులు తీసుకొచ్చే అడుగులు అన్నారు. గోరుముద్ద మెనూలో రాగిజావను అమలు చేసే ప్రయత్నంలో సత్యసాయి ట్రస్టు భాగస్వామ్యం కావడం మంచి పరిణామం అన్నారు.

మార్చి 2 నుంచి అమల్లోకి

విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ మార్చి 2 వ తేదీ నుంచి రాగిజావను జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా అందించనున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. దీనికి రూ.86 కోట్లు- ఖర్చవుతుందన్నారు. ప్రభుత్వంతో పాటు- స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలన్న ఆలోచనతో సత్యసాయి ట్రస్టును ఇందులో భాగస్వామ్యం చేసినట్లు చెప్పారు. విద్యార్థులకు అందించే జావకు అవసరమైన రాగి పిండి, బెల్లం పిండి సత్యసాయి ట్రస్టు సరఫరా చేస్తుందని ఇందుకు సుమారు సుమారు రూ.42 కోట్లు- ఖర్చు అవుతోందన్నారు. మూడు సంవత్సరాల పాటు- సత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ సరఫరా చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. శ్రీ సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ మాట్లాడుతూ బాబా స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్న చేపట్టామన్నారు. వైసీపీ ప్రభుత్వం విద్యారంగాంలో చేస్తున్న కృషి కచ్చితంగా విద్యకు పునరుజ్జీవనం తీసుకొస్తుందన్నారు. సీఎం జగన్ చెప్పిన ప్రతి మాట అమలు చేసి చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఎండీ సీ ఎన్ దీవాన్‌రెడ్డి, మిడ్ డే మీల్స్ డైరెక్టర్ నిధి మీనా, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పి బసంత్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై ప్రతిపక్ష కాంగ్రెస్‌ను తూర్పారబట్టిన మోడీ

### -కాంగ్రెస్ పాలకులు ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేశారు
### -చికిత్స కోసం ఎన్టిఆర్ అమెరికా వెళ్తే ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ పడగొట్టారు
### -కాంగ్రెస్ పార్టీ తన పాలనలో అభివృద్ధికి ఆటంకాలు సృష్టించింది

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీని తూర్పారబట్టారు. కాంగ్రెస్ పాలకులు ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేశారని మోదీ గుర్తు చేశారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 50 సార్లకు పైగా ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వాలను పడగొట్టారని ఆయన విమర్శించారు. తెలుగు దేశం పార్టీ అధినేత నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చికిత్స కోసం అమెరికా వెళ్తే ఆయన ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ పడగొట్టారని మోదీ గుర్తు చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంజీఆర్ వంటి ప్రముఖుల ప్రభుత్వాలను కూడా కాంగ్రెస్ పడగొట్టిందని ప్రధాని గుర్తు చేశారు.

ప్రతిపక్షాలు ఎంత ఎక్కువ బురద జల్లితే, కమలం అంత గొప్పగా వికసిస్తుందని చెప్పారు. కొందరి భాష, ప్రవర్తన భారత దేశానికి నిరాశ కలిగిస్తున్నాయన్నారు. తనపైనా, తన ప్రభుత్వంపైనా ప్రతిపక్షాల ఆరోపణలను ప్రస్తావిస్తూ, ప్రతిపక్షాల వద్ద బురద ఉందని, తన వద్ద గులాల్ ఉందని, ఎవరి దగ్గర ఏది ఉంటే, దానినే వారు వినురుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలించిన సమయంలో అభివృద్ధికి ఆటంకాలు సృష్టించిందని ఆరోపించారు. కాంగ్రెస్ పరిపాలించిన ఆరు దశాబ్దాల కాలంలో మన దేశం నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, అదే సమయంలో చిన్న చిన్న దేశాలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో ఆ సమస్యలకు పరిష్కారాలను అందజేయవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉందని, కానీ ఆ పార్టీ నేతల ప్రాధాన్యతలు, ఉద్దేశాలు వేరు అని తెలిపారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలకు శాశ్వత పరిష్కారాల కోసం తాము కృషి చేస్తున్నామన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ, ఖర్గే గారు చెప్పినట్లుగా పునాదుల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రయత్నించి ఉండవచ్చునని, అయితే కాంగ్రెస్ పాలనా కాలంలో కేవలం గోతులను మాత్రమే తవ్వారని దుయ్యబట్టారు. గడచిన మూడు, నాలుగేళ్ళలో దాదాపు 11 కోట్ల ఇళ్లకు కొళాయి నీటి కనెక్షన్లు అందినట్లు తెలిపారు. సామాన్యులను సాధికారులను చేయడం కోసం జన్ ధన్ ఖాతా ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. గడచిన తొమ్మిదేళ్లలో సుమారు 48 కోట్ల జన్ ధన్ ఖాతాలను తెరిచినట్లు తెలిపారు. ప్రధానమంత్రి మాట్లాడుతుండగా ప్రతిపక్ష సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ సంఘం చేత దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ బుధవారం ముగిసింది. ఈ చర్చకు మోదీ గురువారం సమాధానం చెప్పారు.

# రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి- మంత్రి నరేంద్ర మోదీ పిలుపు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు గురువారం రాజ్యసభలో ఆయన సమాధానం చెప్తూ, రాజకీయ పార్టీలు దేశ భావి తరాల బాలల భవితతో ఆటలాడుకోకూడదని హెచ్చరించారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పాత పింఛను పథకం ను అమలు చేయడానికి ప్రయత్నిస్తుండటాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. మన పొరుగు దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న విషయాన్ని గుర్తు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వాల కార్యకలాపాల్లో కేంద్రం జోక్యం చేసుకుంటోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పరిపాలనా కాలంలో 50 సార్లు భారత రాజ్యాంగంలోని అధికరణ 356ను ప్రయోగించి, రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చి, రాష్ట్రపతి పాలనను విధించిందన్నారు.

### ఉద్యోగం, ఉపాధి

ప్రతిపక్ష పార్టీలు ఉద్యోగం, ఉపాధి మధ్య తేడాను అర్థం చేసుకోవడం లేదన్నారు. డిజిటల్ ఇండియా విస్తరించినందువల్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థ నూతన రంగం వికసిస్తోందని చెప్పారు. మన దేశంలో 90 వేల రిజిస్టర్డ్ స్టార్టప్స్ ఉన్నాయని, ఇవి ఉపాధికి నూతన అవకాశాలను అందుబాటులోకి తీసుకొచ్చాయని తెలిపారు. 2020లో ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇఖఈూ) పేరోల్ లో 1 కోటి మందికిపైగా నమోదయ్యారన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ రోజ్‌గార్ యోజన వల్ల 60 వేల మందికిపైగా లబ్ధి పొందారన్నారు.

మొబైల్ ఫోన్లు

మన దేశం గతంలో మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునేదని, ఇక ఎంత మాత్రం మొబైల్ ఫోన్ల దిగుమతిదారు కాదని, ఇప్పుడు మనమే వీటిని ఎగుమతి చేస్తున్నామని తెలిపారు.

### శాస్త్రవేత్తలను అవమానించారు

కోవిడ్-19 మహమ్మారి ప్రకోపానికి గురైన ప్రపంచానికి వ్యాక్సిన్లను ఇచ్చిన భారతీయ శాస్త్రవేత్తలను అగౌరవపరచే, అవమానించే ప్రయత్నాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఆయుష్మాన్ కార్డ్

వైద్యం కోసం అయ్యే ఖర్చులకు భయపడే మహిళలకు ఆయుష్మాన్ కార్డు ద్వారా బీమా ప్రయోజనాలను కల్పించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు చిన్న తరహా రైతుల అభివృద్ధికి దోహదపడ్డాయన్నారు. వీటివల్ల భారత దేశ పేదలు సాధికారులయ్యారని తెలిపారు.

### బుజ్జగింపులు

అన్ని పథకాల అమలులో నూటికి నూరు శాతం సంతృప్తిని సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. దీనివల్ల అన్ని రకాల బుజ్జగింపులకు తెరపడుతుందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన అమృత కాలంలో ఇది నిజమైన లౌకికవాదమని తెలిపారు. నిజమైన లౌకికవాదం అంటే అందరూ సంతృప్తి చెందడమేనన్నారు. కేవలం ఉద్దేశాన్ని వ్యక్తం చేయడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. వేగం, దిశ, ఫలితాలే అభివృద్ధికి ముఖ్యమైనవని తెలిపారు. 'అందరితో కలిసి, అందరి అభివృద్ధి' అంటే ప్రభుత్వం వల్ల కలిగే లబ్ధి సమాజంలోని ప్రతి వర్గానికి తప్పనిసరిగా చేరడమేనని తెలిపారు. తాము నిజమైన లౌకికవాదాన్ని ఆచరిస్తున్నామన్నారు. అన్ని రకాల వివక్షను నిర్మూలించడమే తమ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ నినాదం 'అందరితో కలిసి, అందరి అభివృద్ధి' అని చెప్పారు. దేశం మద్దతు తమకు ఉందని తెలిపారు. దేశం కాంగ్రెస్‌ను అనేకసార్లు తిరస్కరించిందన్నారు.

### గిరిజనుల కోసం...

గిరిజనులు అభివృద్ధి చెందకుండా కాంగ్రెస్ నిరోధించిందన్నారు. ఆ పాపాలకు శిక్షను ఆ పార్టీ ఇప్పుడు అనుభవిస్తోందన్నారు. వెనుకబడిన వర్గాలన్నిటికీ కొత్త బడ్జెట్ గొప్ప అవకాశాలను కల్పించిందని చెప్పారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న 110 జిల్లాలను తాము గుర్తించామని, వీటిని సత్వరం అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. నిరంతర కృషితో ఈ జిల్లాల్లో విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయన్నారు. ఈ జిల్లాల అభివృద్ధిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి వల్ల 3 కోట్ల మందికిపైగా లబ్ధి పొందుతున్నారని చెప్పారు. 2014వ సంవత్సరానికి ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు గిరిజనుల కోసం సుమారు రూ.20,000 కోట్లు కేటాయించిందన్నారు. అయితే తన ప్రభుత్వం రూ.1.20 లక్షల కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో ఐదు రెట్లు ఎక్కువ నిధులను గిరిజనాభివృద్ధి కోసం కేటాయించినట్లు చెప్పారు. నాలుగు దశాబ్దాలకు పైగా ఏమీ చేయని కాంగ్రెస్‌ను భారత దేశం తిరస్కరించిందని చెప్పారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

2014 వరకు (మోదీ ప్రభుత్వానికి పూర్వం) దేశ జనాభాలో సగం మందికిపైగా బ్యాంకింగ్ సదుపాయాలు ఉండేవి కాదన్నారు. గడచిన తొమ్మిదేళ్ళలో 48 కోట్లకుపైగా బ్యాంకు ఖాతాలను కొత్తగా తెరిచామన్నారు. దేశ సమస్యలకు శాశ్వత పరిష్కారాలను కనుగొనడంపైనే తమ ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. టెక్నాలజీ సహాయంతో పని సంస్కృతిని మార్చామని చెప్పారు. వేగాన్ని మరింత పెంచడం, పరిధిని విస్తరించడంపై దృష్టి సారించామని చెప్పారు. అందరినీ సాధికారులను చేయడానికి బీజేపీ కృషి చేస్తోందన్నారు. అందరికీ మెరుగైన జీవితాన్ని అందించడం కోసం తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు.

### కాంగ్రెస్ బాధ

కాంగ్రెస్ అనుభవిస్తున్న బాధను తాను అర్థం చేసుకోగలనని మోదీ చెప్పారు. భారత దేశంలో కాంగ్రెస్ ఖాతాను బీజేపీ మూసేసిందన్నారు. కాంగ్రెస్ దేశంలో అభివృద్ధికి ఆటంకాలు సృష్టించిందన్నారు. ఆ పార్టీ పరిపాలన కాలాన్ని దేశం నష్టపోయిందని, అదే సమయంలో చిన్న చిన్న దేశాలు అభివృద్ధి చెందాయని అన్నారు.

# నంద్యాల జిల్లాలో పేలుడు.. ఐదుగురికి తీవ్రగాయాలు

అమరావతి, ఫిబ్రవరి 10:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లాలో పేలుడు ఘటన జరిగింది. జిల్లాలోని ఆలమూరులో కల్లు దుకాణం వద్ద పేలుడు ఘటన జరగడంతో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. గాయాలపాలైన వారిని ఆస్పత్రికి తరలించారు. భారీ శబ్దంతో ఈ పేలుడు ఘటన జరగడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. నాటుబాంబు పేలిందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పేలుడు ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# రైతు బజార్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి

మెదక్, ఫిబ్రవరి 10: (నేటి నిజం ప్రతినిధి):మెదక్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న రైతు బజార్ నిర్మాణ పనులను వేగవంతం చేసి మార్చి నెలాఖరు నాటికీ ప్రజలకు అందుబాటులో తేవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కాంట్రాక్టర్ ను ఆదేశించారు . శుక్రవారం స్థానిక కూంగాయల మార్కెట్ ఆవరణలో నిర్మిస్తున్న రైతు బజార్ నిర్మాణ పనులను , దుకాణ సముదాయాలు, పార్కింగ్ ప్రాంతాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మునిసిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ పనులు మరింత శరవేగంతో చేయాలని, అవసరమైతే కూలీలను రెట్టింపు సంఖ్యలో పెట్టకోవాలని, ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. దుకాణాలను పారదర్శకంగా కేటాయించాలని సూచించారు. కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ కార్యదర్శి , డిఎస్పి సైదులు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెష్, రెన్యూవల్ పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌ల కొరకు గడవు తేదీని ప్రభుత్వం మార్చ్ 31 వరకు పొడగింపు

మెదక్, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి):ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఫ్రెష్, రెన్యూవల్ పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ ల కొరకు గడవు తేదీని ప్రభుత్వం మార్చ్ 31 వరకు పొడగించిందని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కాలర్ షిప్ ల మంజూరుకు గత జనవరి 31 వరకు గడవు ఉండగా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మార్చి నెలాఖరువరకు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించిందని ఆమె తెలిపారు. కావున జిలాలో అర్హత గల షెడ్యూల్ కులాల విద్యార్థిని, విద్యార్థులు మార్చి 31 లోగా వజుజీబబ.ఇణణ.ఐనీల.తిని వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆమె సూచించారు. అదేవిధంగా సంబంధిత ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం, ప్రిన్సిపల్స్ తమ కళాశాలనందు అర్హత గల విద్యార్థులందరిచేత పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లాకప్ దరఖాస్తు చేసుకునేవిధంగా తగు చర్యలు తీసుకోవాలసినదిగా విజయలక్ష్మి పేర్కొన్నారు.

# ఏపీలో కోతకు గురవుతున్న తీరం.. 3.5 కి.మీ మేర కోల్పోయిన విశాఖ నగరం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సముద్ర తీరం విపరీతంగా కోతకు గురవుతోందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎంపీ జీవీఎల్ నరసింహారావు రాజ్యసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు కేంద్ర భూ విజ్ఞాన శాఖ మంత్రి డా. జితేంద్ర సింగ్ ఇచ్చిన సమాధానంలో ఈ విషయం వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో 29 శాతం మేర కోతకు గురవుతూ క్షీణిస్తోందని కేంద్ర మంత్రి తెలిపారు. ముఖ్యంగా విశాఖపట్నంలో 15.42 కి.మీ పొడవైన తీరం ఇప్పటివరకు 3.5 కి.మీ మేర కోతకు గురైందని వెల్లడించారు. నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ (ఎన్సీసీఆర్) అధ్యయనంలో కోతకు గురవుతున్న తీర ప్రాంతం గురించి భయానక వాస్తవాలు వెలుగులోకొచ్చాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 294.89 కిలోమీటర్లు అంటే 28.7 శాతం తీరప్రాంతం వివిధ స్థాయిల్లో కోతకు గురైందని వెల్లడిస్తూ అత్యధికంగా తూర్పుగోదావరిలో (89.25 కి.మీ), ఆ తరువాత కృష్ణ జిల్లా (57.55 కి.మీ), నెల్లూరు (53.32 కి.మీ), విశాఖపట్నం (25.81 కి.మీ), శ్రీకాకుళం (25.12 కి.మీ) మేర తీరం కోతకు గురయ్యిందని కేంద్రమంత్రి తెలియజేశారు.

తీరం కోతకు గురవడానికి తలెత్తుతున్న పరిస్థితులు, కారణాల గురించి వివరిస్తూ.. ఉష్ణమండల తుఫానులు, రుతుపవనాల కారణంగా తలెత్తే వరదలు, సముద్ర మట్టం పెరుగుదల తదితర ప్రకృతి సహజ వైపరీత్యాలకు తోడు ఓడరేవులు, నౌకాశ్రయాల నిర్మాణాలు, నదులు దెబ్బతినడం వంటివి కూడా కోతకు కారణమవుతున్నాయని కేంద్ర మంత్రి వివరించారు. కోత కారణంగా భూమి, ఆవాసాలు, మత్స్యకారులు జీవనోపాధి దెబ్బతినడంతో పాటు ఫిషింగ్ కార్యకలాపాలకు అవసరమైన స్థలం తగ్గిపోతుందని చెప్పారు. విశాఖ నగరంలో మూడు దశాబ్దాలుగా కోతను ఎదుర్కొంటోందని, ప్రతికూల పరిస్థితుల్లో సుమారు 3.5 కిలోమీటర్ల పర్యాటక బీచ్, తీరప్రాంత రహదారులు కోతకు గురై క్షీణించాయని వివరించారు.

అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ జీవీఎల్ నరసింహారావు.. తీరం కోతను నివారించేందుకు పటిష్టమైన కార్యాచరణను రూపొందించి, విశాఖ నుంచే దాన్ని అమలు చేయడం మొదలు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతానని చెప్పారు. విశాఖ వంటి సుందర పర్యాటక నగరంలో తీర ప్రాంతం కోతకు గురవడం సామాన్య విషయం కాదని అన్నారు. నగరవాసుల్లో కూడా ఈ విషయంపై పూర్తి అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. త్వరలో విశాఖలో ఈ విషయంపై వివిధ వర్గాల ప్రముఖులతో ఒక అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్టు ఆయన వెల్లడించారు.

# ఆరోగ్య సేతు సమాచారం ప్రొటోకాల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:విపత్తు నిర్వహణ చట్టం-2005 కింద ఏర్పాటైన జాతీయ కార్యనిర్వాహక కమిటీ, ఆ చట్టంలోని సెక్షన్ 10 సబ్-సెక్షన్‌లోని (2) క్లాజులు (ఫ్ర), (తి) ద్వారా దఖలు పడిన అధికారం ప్రకారం 29.3.2020 తేదీన ఒక ఉత్తర్వును జారీ చేసింది. కొవిడ్-19 మహమ్మారికి సంబంధించి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడానికి, సమర్థవంతమైన పరిష్కారాలను అందించడానికి, ప్రణాళికలు/విధానాలు/వ్యూహాలు/నిర్ణయాలు తీసుకుని, సమర్థవంతంగా ఉసమయానుకూలంగా వాటిని అమలు చేసేలా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడానికి సాంకేతికత ఉ సమాచార నిర్వహణపై పట్టు ఉన్న ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తూ ఈ ఉత్తర్వును జారీ చేసింది. సాధికారత బృందం నిర్ణయం ప్రకారం, ఆరోగ్య సేతు మొబైల్ అప్లికేషన్ ద్వారా సమాచారాన్ని సురక్షితంగా సేకరించడం, వ్యక్తుల వ్యక్తిగత సమాచార భద్రతను నిర్ధరించడానికి 'ఆరోగ్య సేతు డేటా యాక్సెస్ అండ్ నాలెడ్జ్ షేరింగ్ ప్రోటోకాల్ - 2020'ని వివరిస్తూ జాతీయ కార్యనిర్వాహక కమిటీ చైర్‌పర్సన్ 11.5.2020 తేదీ ఒక ఉత్తర్వు జారీ చేశారు.

ఈ ప్రోటోకాల్ నిబంధనలకు అనుగుణంగా, ఆరోగ్య సేతు మొబైల్ అప్లికేషన్‌లో ఉన్న వ్యక్తులను గుర్తించే సదుపాయం నిలిపివేయడం జరిగింది, దాని ద్వారా సేకరించిన వ్యక్తుల సమాచారం తొలగించడం జరిగింది.

కేంద్ర ఆరోగ్య, మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ఆరోగ్య శాఖలు, జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ అధికారులు, జిల్లా వైద్యుల నుంచి అనుమతి పొందిన అధికారులు మాత్రమే ఆరోగ్య సేతు ద్వారా సేకరించిన సమాచారాన్ని వినియోగించుకునే ఏర్పాటు చేశారు.

ఆరోగ్య సేతు మొబైల్ అప్లికేషన్ ద్వారా సేకరించిన వ్యక్తుల గుర్తింపు సమాచారం తొలగించడం జరిగింది.

కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతికత శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ ఈరోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారం ఇచ్చారు.

# స్పీకర్ పోచారం బర్త్ డే.. కేక్ కట్ చేయించిన మంత్రులు



హైదరాబాద్, ఫిబ్రవరి 10:నేడు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు. దాంతో రాష్ట్ర మంత్రులు ఆయన ఛాంబర్‌లో పోచారానికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో పాటు పలువురు స్పీకర్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్‌తో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు..తదితరులు పాల్గొన్నారు.

# PMEGP పథకం కింద పశ్చిమ ప్రాంతంలో పంపిణీ అయిన సబ్సిడీ మొత్తం లోన్ రూ. 304.65 కోట్లు & రూ.100.55 కోట్లు మార్జిన్ మనీ




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:స్వావలంబన భారతదేశం వైపు మరో ముందడుగు వేస్తూ, ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్, పశ్చిమ ప్రాంతంలోని 1463 మంది లబ్ధిదారులకు (గోవా, మహారాష్ట్ర, గుజరాత్, డామన్ మరియు దయ్యూ, దాద్రా-నగర్ హవేలీ) రూ. 100.55 కోట్ల మార్జిన్ మనీ సబ్సిడీని పంపిణీ చేశారు. మంజూరైన రూ. 304.65 కోట్ల రుణం నుంచి, ఇందులో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద మహారాష్ట్ర రాష్ట్రంలోని 654 మంది లబ్ధిదారులకు మార్జిన్ మనీ గ్రాంట్ మొత్తం రూ. 24.38 కోట్లు పంపిణీ చేశారు. ఐఎఎఅ అనేది భారత ప్రభుత్వ ఉపాధి-ఆధారిత ప్రధాన పథకం.

ఈ సందర్భంగా కెవిఐసి చైర్మన్ ప్రసంగిస్తూ ప్రధానమంత్రి స్వయం సమృద్ధి భారత్ కల సాకారం చేయడంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ చేపట్టే వివిధ కార్యక్రమాల ద్వారా చాలా తక్కువ ఖర్చుతో మారుమూల ప్రాంతాల్లోని చేతివృత్తుల వారికి ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. ఐఎఎఅ యొక్క గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద కుమ్హార్ సశక్తికరణ్ యోజన, హనీ మిషన్, చార్మ్ కరిగర్ సశక్తికరణ్ యోజన, అగరబత్తుల తయారీ, వంటి పథకాల ద్వారా అధునాతన శిక్షణ మరియు టూల్ కిట్‌లను అందించడం ద్వారా మరింత మంది కళాకారుల ఆర్థిక మరియు సామాజిక స్థితిని మెరుగుపరచడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిలో హ్యాండ్‌మేడ్ పేపర్ వంటి పర్యావరణసహితమైన పథకాలు కూడా ఉన్నాయని శ్రీ మనోజ్ కుమార్ అన్నారు.

సంపన్నమైన, బలమైన, స్వావలంబన మరియు సంతోషకరమైన దేశాన్ని నిర్మించడానికి, చైర్మన్ ఐఎఎఅ వారి యూనిట్లను విజయవంతంగా నడిపే విధంగా ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులను ప్రేరేపించారు. ఇది నిరుద్యోగ యువతను ప్రేరేపిస్తుంది. స్వావలంబన ద్వారా "ఉద్యోగార్థులకు బదులుగా, ఉద్యోగ ప్రదాతగా ఉండండి" అన్నది భారతదేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జి అందించిన నినాదం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భారత ప్రభుత్వం రూపొందించిన ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుండడం గమనార్హం. ఈ పథకం కింద, ఏ పారిశ్రామికవేత్త అయినా తయారీ రంగంలో రూ. 50 లక్షల వరకు మరియు సేవా రంగంలో రూ. 20 లక్షల వరకు యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ యూనిట్ల స్థాపన కోసం, మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 15% నుండి 25% పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు మరియు 25% నుండి 35% గ్రామీణ ప్రాంతాల్లో భారత ప్రభుత్వం మంజూరు చేస్తుంది. దీనితో పాటు, లబ్ధిదారులను స్థాపించిన వ్యవస్థాపకులుగా చేయడానికి రుణ ఆమోదం పొందిన తర్వాత వారికి ఉచిత వ్యవస్థాపకత అభివృద్ధి శిక్షణ కూడా అందిస్తుంది.

కార్యక్రమంలో, చైర్మన్ ఐఎఎఅ ప్రాంతంలో కొనసాగుతున్న ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కార్యకలాపాల ప్రచారం కోసం ఏర్పాటు చేసిన "ఖాదీ సంవాద్" చర్చలో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కళాకారులు, సంస్థ ప్రతినిధులు మరియు వ్యవస్థాపకులతో కలిసి కాసేపు సంభాషించారు. అలాగే వారితో కలిసి ఉత్సాహభరితమైన వాతావరణంలో భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రముఖులు, పీఎంఈజీపీ లబ్ధిదారులు, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సంస్థల ప్రతినిధులు, కేవీఐసీ అధికారులు.. తదితరులు అందరూ పాల్గొన్నారు.

# ఉపాధి నిధుల తగ్గింపుతో వలసలు తప్పవా?

## గడచిన ఏడాది కేటాయింపులతో పోలిస్తే 17.8 శాతం తక్కువ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ఈసారి కేంద్ర బడ్జెట్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాని (ఎంజీఎన్ఆర్‌జీఏ)కి కేటాయింపులు తగ్గించడం వల్ల వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరీ ముఖ్యంగా రాయలసీమ వంటి ప్రాంతాలతోపాటు వెనుకబడిన జిల్లాలో దీని ప్రభావం స్పష్టంగా కనిపించే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు. ఇదే అంశంపై నిధుల కోత వల్ల రైతు కూలీలు నష్టపోతారని, ఫలితంగా ఇతర రాష్ట్రాలకు వలసలు పెరుగుతాయని అనంతపురం జిల్లాలో అనేక దశాబ్దాలుగా రైతు కూలీల సంక్షేమంతో అనుబంధం ఉన్న యంగ్ ఇండియా ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు నరేంద్ర బేడీ చెప్పిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు.

2023 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి కేటాయింపులను రూ.60 వేల కోట్లకు తగ్గించింది, ఇది గత నాలుగేళ్లలో కేయటాంచిన వాటిలో కనిష్ఠస్థాయిగా ఉంది. 2022-2023 బడ్జెట్ అంచనాలో కేటాయించిన రూ.73 వేల కోట్లతో పోలిస్తే ఇది 17.8 శాతం తక్కువగా ఉంది. ఇంకా, అనేక కరువు పీడిత ప్రాంతాలు కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల కారణంగా నగదు కొరతను ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల కారణంగా పేదలు తమ జీవనోపాధి కోసం పట్టణ కేంద్రాలకు వలస వెళ్తున్నారు.

### కొనసాగుతున్న వలసలు..

రాయలసీమలోని కర్నూలు జిల్లా ఆదోని డివిజన్ నుంచి రాష్ట్రంలోని ఇతర పట్టణ ప్రాంతాలకు, బయట ప్రాంతాలకు అనేక కుటుంబాలు వలస వెళ్లాయి. అదే తరహాలో అనంతపురం జిల్లాలోని మెజారిటీ గ్రామాల నుంచి నగరాలకు వలసలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇక శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుండి కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) గ్రామీణ భారతదేశంలోని శ్రామిక పేదలకు జీవనాధారంగా పనిచేస్తుంది, ఇది కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో స్పష్టంగా నిరూపించబడింది. 2021లో సగటున రూ. 200 రోజువారీ వేతనంతో 23 రోజుల పని దినాలు కల్పించి నెలకు సగటున రూ.1,500 ఆర్జించినట్లు ప్రజా సైన్స్ వేదిక తెలిపింది. 2020 నాటి నీతి ఆయోగ్ నివేదిక, గృహ ఆదాయం మరియు పేదరిక నిర్మూలనపై పథకం ప్రభావం చూపుతూ గ్రామీణ భారతదేశంలో సమ్మిళిత వృద్ధికి ఇది శక్తివంతమైన సాధనం అని కూడా పేర్కొంది.

### కేటాయింపులు పెరిగితేనే..

కేటాయింపులో గణనీయమైన పెంపుదలతోనే పేదలకు సంవృద్ధిగా పనిదినాల సంఖ్యను పెంచడం సాధ్యమవుతుంది. ఉదాహరణకు ఒక్కొక్కరికి సగటున 60 రోజుల పనిని అందించడానికి దాదాపు రూ.1.1 లక్షల కోట్లు అవసరమైతే అదే 80 రోజుల వంతున పనిని అందించడానికి రూ.1.5 లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. ఈ పథకం కింద గత ఐదేళ్లలో వార్షిక సగటు వేతన పెరుగుదల 5.1 శాతంగా ఉంది. దీనిప్రకారం ప్రస్తుత సంవత్సరంలో సగటున ప్రతి వ్యక్తికి రోజుకు రూ.217.7 వేతనం వస్తుంటే అది వచ్చే సంవత్సరంలో రూ.229కి పెరగాల్సి ఉంది. అయితే, ఈపథకం కింద ప్రతి పేదవాడికి సగటున 48 రోజుల పని కల్పించడం తప్పనిసరనే ప్రతిపాదన కూడా ఉంది. అయితే గత ఏడాది పెండింగ్‌లో ఉన్న వేతన బిల్లులను కూడా పరిగణనలోకి తీసుకుని కేటాయింపులు చేసినట్లయితే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వీటన్నింటి దృష్ట్యా ఈఏడాది కేటాయింపును రూ.87,500 కోట్లకు పెంచాల్సి ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.

ఉదాహరణకు, జనవరి 2022లో పెండింగ్ బిల్లులు రూ.3,358 కోట్లు. ఇదే విధమైన పెండెన్సీని పరిగణనలోకి తీసుకుంటే, ఎంఎన్ఆర్‌జీఏ వ్యయం 2022-23లో కేటాయించిన దానికంటే ఎక్కువగా ఉండాల్సి ఉందని వారు పేర్కంటున్నారు. ఎంఎన్ఆర్‌జీఏ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద పేదరిక వ్యతిరేక ప్రభుత్వ-ఉపాధి పథకంగా ప్రపంచ బ్యాంకుచే అభివర్ణించబడందని, ఆమేరకు కేటాయింపులు ఉన్నట్లయితే గ్రామాల్లో వలసల నిర్మూలనకు దోహదపడేదని నిపుణులు చెబుతున్నారు.

# ఎలక్ట్రానిక్స్ ఉ ఐటీ మంత్రిత్వ శాఖ రేపు జరపనున్న 'డిజిటల్ పేమెంట్స్ ఉత్సవ్'ను ప్రారంభించనున్న శ్రీ అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: న్యూదిల్లీలో జరగనున్న 'డిజిటల్ పేమెంట్స్ ఉత్సవ్', సమగ్ర ప్రచార ప్రణాళికను ప్రారంభించే కార్యక్రమానికి కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఉ సమాచార సాంకేతికత శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఎలక్ట్రానిక్స్ ఉ సమాచార సాంకేతికత శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ గౌరవ అతిథిగా పాల్గొంటారు. శాఖ కార్యదర్శి శ్రీ అల్కేష్ కుమార్ శర్మ, ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారు.

పౌరులకు డిజిటల్ సాధికారత కల్పించాలన్న తన దృక్పథం గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తరచూ చెబుతుంటారు. ఇది, డిజిటల్ ప్రభావం దిశగా భారతదేశం మారుతున్న సమయం. తన సామర్థ్యాన్ని గ్రహించి, ఎలక్ట్రానిక్స్ ఉ సమాచార సాంకేతికత రంగంలో ప్రపంచ నాయకుడిగా ఎదగడానికి భారత్ ముందున్న సమయం ఇది. యూపీఐ వంటి సాంకేతికతలు మొత్తం చెల్లింపుల వ్యవస్థను మార్చాయి, ప్రపంచంలోనే అత్యధిక వాస్తవ-సమయ డిజిటల్ చెల్లింపు లావాదేవీలను సాధించాయి. మొత్తం లావాదేవీల్లో డిజిటల్ లావాదేవీల వాటా 40 శాతానికి చేరింది. ఈ ఘనతను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మాటల్లో చెప్పాలంటే - 'భారతదేశం తన ఆవిష్కరణల నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది.'

భారతదేశం 'స్వాతంత్ర్య అమృత్ మహోత్సవ్'ను జరుపుకుంటోంది, ఇప్పుడు 'జీ20 అధ్యక్ష' స్థానంలో ఉంది.

ఈ సందర్భంగా, ఎలక్ట్రానిక్స్ ఉ సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ పౌరులందరికీ సులభమైన, అనుకూలమైన డిజిటల్ చెల్లింపు విధానాల అందుబాటును మెరుగుపరడానికి ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా, కఠిన భౌగోళిక ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలు, చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులకు ఈ వ్యవస్థలోకి చేర్చడంపై దృష్టి సారించింది. ఇందుకోసం, దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి, అన్ని వర్గాల సహకారంతో, 2023 ఫిబ్రవరి 9 నుంచి 2023 అక్టోబర్ 9 వరకు "డిజిటల్ పేమెంట్స్ ఉత్సవ్" పేరిట దేశవ్యాప్తంగా ఒక భారీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

# గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాలలో ఆరోగ్య వ్యవస్థల నవీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:దేశంలోని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ లో భాగంగా సబ్ హెల్త్ సెంటర్ ( పట్టణ మరియు గ్రామీణ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పట్టణ మరియు గ్రామీణ) మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (పట్టణ మరియు గ్రామీణ) లతో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ లో మూడు స్తంభాలుగా మూడు-స్థాయి వ్యవస్థను కలిగి ఉంటుంది.

నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 20,000 (కొండలు మరియు గిరిజన ప్రాంతాలలో) మరియు 30,000 (మైదానాలలో) ఒక పీ హెచ్ సీ ని మరియు 5,000 (సాధారణ) మరియు 3000 (కొండలు మరియు కొండ ప్రాంతాల్లో) జనాభా కోసం ఉప కేంద్రం, అలాగే గిరిజన ప్రాంతం (కొండలు మరియు గిరిజన ప్రాంతంలో) 80,000 జనాభాకు మైదానాలలో 1,20,000 జనాభా కోసం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి. అదేవిధంగా, డిస్ట్రిక్ట్ హాస్పిటల్ (ఆఊ), సబ్-డిస్ట్రిక్ట్ హాస్పిటల్ (ూఆఊ) మరియు ఫస్ట్ రెఫరల్ యూనిట్-కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు సెకండరీ కేర్ సేవలను అందిస్తాయి.

గ్రామీణ ఆరోగ్య గణాంకాలు (ఖీఊూ) రాష్ట్రాలు/ యూ టీ లు నివేదించిన హెల్త్ కేర్ అడ్మినిస్ట్రేటివ్ డేటా ఆధారంగా వెలువరించే వార్షిక ప్రచురణ. 2021-22 లో గ్రామీణ ఉ గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్న సబ్-సెంటర్లు, పీ హెచ్ సీ లు, సీ హెచ్ సీ లు, సబ్-డివిజనల్ హాస్పిటల్, జిల్లా హాస్పిటల్ ఉ మెడికల్ కాలేజీల రాష్ట్ర/యూటీ వారీగా ఉన్న వివరాలతో పాటు మానవ వనరుల కొరత వివరాలను ఆర్ హెచ్ ఎస్ యొక్క క్రింది లింక్‌లో చూడవచ్చు.

దేశంలోని వివిధ ప్రాంతాల్లో 22 ఎయిమ్స్‌లను ఏర్పాటు చేసేందుకు భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

ఈ ఎయిమ్స్ ఏర్పాటైన తర్వాత, గిరిజన మరియు గ్రామీణ జనాభాతో సహా సమాజంలోని అన్ని వర్గాలకు సేవలందిస్తుంది.

భారత ప్రభుత్వం భారతీయ ప్రజారోగ్య ప్రమాణాలు, 2022 ను ప్రారంభించింది, ఇది ఆరోగ్య కేంద్రాల వద్ద ఆరోగ్య సేవలను అందించడానికి మౌలిక సదుపాయాల నాణ్యత, మానవ వనరులు, మందులు, డయాగ్నస్టిక్స్, పరికరాలు, నాణ్యత మరియు పాలన అవసరాల కోసం ఏకరీతి ప్రమాణాలను నిర్దేశించే విధానం.

జాతీయ ఆరోగ్య మిషన్ (ఔఊఓ) ప్రజల అవసరాలకు జవాబుదారీగా ప్రతిస్పందించే సరసమైన ఉ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలకు సార్వత్రిక సమానత్వ ప్రాప్యతను సాధించాలని భావిస్తుంది. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ జాతీయ ఆరోగ్య మిషన్ కింద ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్స్ (ఖఎఖలు) రూపంలో అందిన ప్రతిపాదనల ఆధారంగా ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్రాలు/ యూ టీ లకు సాంకేతిక మరియు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. నిబంధనలు, అలాగే అందుబాటులో ఉన్న వనరుల ప్రకారం రికార్డ్ ఆఫ్ ప్రొసీడింగ్స్ (ఖీఖబ) రూపంలో వచ్చిన ప్రతిపాదనలకు భారత ప్రభుత్వం ఆమోదం అందిస్తుంది.

15 వ ఫైనాన్స్ కమిషన్ రాష్ట్రాల్లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు స్థానిక ప్రభుత్వం ద్వారా ఐదేళ్ల కాలంలో (2021-2026) రూ.70,051 కోట్లు మొత్తం గ్రాంట్లను,ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (ఖఓ-ఃఊఎఓ) కింద రూ. 64,180 కోట్లు మొత్తం తో సబ్-హెల్త్ సెంటర్లు, అర్బన్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు, బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలు మరియు క్రిటికల్ కేర్ హాస్పిటల్ బ్లాక్‌ల కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ విషయాన్ని తెలిపారు.

# బీబీసీపై నిషేధం... సుప్రీంకోర్టు ఆగ్రహం...

ఢిల్లీ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై వివాదాస్పద డాక్యుమెంటరీని ప్రసారం చేసిన బీబీసీ కార్యకలాపాలను భారత దేశంలో నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. పూర్తిగా తప్పుడు అవగాహనతో ఈ పిటిషన్‌ను దాఖలు చేశారని పేర్కొంది. హిందు సేన చీఫ్ విష్ణు గుప్త ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. మోదీపై రెండు భాగాలుగల డాక్యుమెంటరీని బీబీసీ ప్రసారం చేసిన సంగతి తెలిసిందే. బీబీసీ ఈ డాక్యుమెంటరీలో భారత దేశ వ్యతిరేక వైఖరిని ప్రదర్శించిందని విష్ణు గుప్త తన పిటిషన్‌లో ఆరోపించారు. అంతర్జాతీయంగా ఎదుగుతున్న భారత దేశానికి, మోదీకి వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర ఫలితమే ఈ డాక్యుమెంటరీ అని పేర్కొన్నారు. మోదీ, భారత్ ఎదుగుదలను భారత దేశ వ్యతిరేక లాబీ, మీడియా, మరీ ముఖ్యంగా బీబీసీ జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. దీనిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం స్పందిస్తూ, ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు నిరాకరించింది. ఈ డాక్యుమెంటరీని ప్రభుత్వం నిషేధించడం సహా ఇతర అంశాలు ప్రత్యేకమైనవని తెలిపింది.

# తప్పుదోవ పట్టించే ప్రకటనలను అరికట్టడానికి మార్గదర్శకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:వినియోగదారుల రక్షణ చట్టం, 2019 లోని సెక్షన్ 18 ద్వారా సంక్రమించిన అధికారాల మేరకు వినియోగదారుల ప్రయోజనాలను రక్షించడానికి కేంద్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటి ప్రకటనలకు సంబంధించి మార్గదర్శకాలను జారీ చేసిందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి శ్రీమతి సాధ్వి నిరంజన్ జ్యోతి తెలిపారు. ఈరోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తప్పుదోవ పట్టించే ప్రకటనల జారీని అరికట్టడానికి, తప్పుదోవ పట్టించే విధంగా ఉన్న ప్రకటనల కోసం ప్రచారం చేయడం లాంటి అంశాలకు సంబంధించి 2022 జూన్ 9, 2022న మార్గదర్శకాలు జారీ అయ్యాయని మంత్రి వివరించారు. తప్పుదోవ పట్టించే ప్రకటనలను అరికట్టడం, అటువంటి ప్రకటనల వల్ల వినియోగదారులు దోపిడీకి గురి కాకుండా చూసి వారి ప్రయోజనాలు రక్షించడం లక్ష్యంగా కేంద్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ మార్గదర్శకాలను జారీ జేసింది. ఈ మార్గదర్శకాలు ప్రకటనకు అనుకూలంగా ప్రచారం చేసే ఒక వ్యక్తి లేదా సంస్థ అభిప్రాయం, నమ్మకం, నిర్ణయం లేదా అనుభవం వంటి అంశాలు ఏదైనా వస్తువులు, ఉత్పత్తి లేదా సేవకు వర్తిస్తాయి.

ప్రకటనలకు ప్రచారం చేయడానికి ఆమోదం తెలిపే ముందు తగిన శ్రద్ధ అవసరమని ఈ మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి. ఒక ప్రకటనకు ఆమోదం తెలిపి, అనుకూలంగా ప్రచారం చేసే వ్యక్తి, వ్యక్తులు లేదా సంస్థ నిజమైన, సహేతుకమైన ప్రస్తుత అభిప్రాయాన్ని ప్రతిబింబించాలి. ప్రకటనకు సంబంధించి తగిన సమాచారం లేదా అనుభవం కలిగి ఉండాలి. గుర్తించిన వస్తువులు, ఉత్పత్తి లేదా సేవ మోసం చేసే విధంగా ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏదైనా చట్టం ప్రకారం ఏ ప్రకటనలో కనిపించ కుండా నిషేధించబడిన భారతీయ నిపుణులు, అటువంటి వృత్తికి చెందిన విదేశీ నిపుణులు భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తి లేదా మరేదైనా అటువంటి ప్రకటనకు ప్రచారం చేయడానికి అనుమతి లభించదు.

వినియోగదారుల రక్షణ చట్టం, 2019లోని సెక్షన్ 21(2) ప్రకారం తప్పుడు లేదా తప్పుదారి పట్టించే ప్రకటనల విషయంలో పదేపదే ఉల్లంఘనలకు పాల్పడితే రూ.10 లక్షలు లేదా రూ.50 లక్షల వరకు .తయారీదారు లేదా ఎండార్సర్‌పై కేంద్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటి జరిమానా విధించవచ్చు.

# తెలంగాణలో మళ్లీ టీడీపీకి పూర్వ వైభవానికి చంద్రబాబు స్కెచ్!

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); తెలంగాణలో మళ్లీ టీడీపీకి ఊపునివ్వడానికి చంద్రబాబు స్కెచ్ గీస్తున్నారు. ఒకప్పుడు తెలంగాణలో పార్టీకి కీరోల్ పోషించిన వారందరినీ తిరిగి తెలుగుదేశం పార్టీలోకి తీసుకురావడానికి చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. మాజీ టీడీపీ సీనియర్ నేత మండవ వెంకటేశ్వరరావు మళ్లీ టీడీపీలోకి రావాలని నిర్ణయించుకున్నట్లుగా నిజామాబాద్లో పుకార్లుషికార్లు చేస్తున్నాయి. ఆయన అసలు ప్రత్యక్ష రాజకీయాల్లో లేరు. గత పార్లమెం?ట ఎన్నికల సందర్భంగా కవిత పరిస్థితి క్లిష్టంగా ఉందని గ్రహించిన కేసీఆర్ ఆయన ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ కండువా కప్పారు. ఆ తర్వాత పట్టించుకోలేదు. ఆయన సినీయారిటీకి తగిన గౌరవం ఇవ్వలేదు. దీంతో బీఆర్ఎస్ లో ఆయన యాక్టివ్ గా కనిపించలేదు. తెలంగాణలో టీడీపీకి మళ్లీ ఊపిరి లూదాలని భావిస్తున్న చంద్రబాబు ఈ మేరకు ఒకనాడు టీడీపీలోని యాక్టివిస్టులు సీనియర్లను తట్టి లేపుతున్నారు. టీడీపీ మొదట ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించి ఊపిరిలూదింది. ఆ సభలో పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలంగాణలో విస్తరిస్తామని ప్రకటించారు. త్వరలోనే నిజామాబాద్ మహబూబ్ నగర్ తదితర ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించబోతున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీని వీడి వెళ్లినవంతా తిరిగిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత టీడీపీ తుడిచిపెట్టుకుపోయింది. రేవంత్ రెడ్డి లాంటి నేతలు కాంగ్రెస్ లో చేరారు. మిగతా వారు టీఆర్ఎస్ . బీజేపీలోకి వెళ్లిపోయారు. పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఖమ్మం సభతో ఊపుతెచ్చారు. ఇప్పుడు నిజామాబాద్ లాంటి ఆంధ్రా ప్రజలు ఎక్కువగా ఉండే చోట జెండా పాతాలని చూస్తున్నారు. నిజామాబాద్ లో చాలామంది టీడీపీ నాయకులు చంద్రబాబుకు టచ్ లో ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో పార్టీకి మంచి క్యాడర్ ఉండడంతో ఆ జిల్లాలో కార్యక్రమాలు చేపట్టేందుకు నాయకులు సిద్ధమవుతున్నారు. నిజామాబాద్ రూరల్ బాన్సువాడ బోధన్ నియోజకవర్గాలపై పార్టీ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. జనవరి చివరివారంలో బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. చంద్రబాబుతోపాటు ముఖ్యమైన నాయకులు కొందరినీ ఆహ్వానించి వారి సమక్షంలో పార్టీలో చేరికలను ప్రోత్సహించాలనుకుంటున్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పోలవరం నిర్మాణంలో జాప్యం- అంబటి రాంబాబు

అమరావతి, ఫిబ్రవరి 10: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు పరిశీలించారు. ప్రాజెక్టులోని లోయర్ కాఫర్ డ్యామ్, డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైందన్నారు. కాఫర్ డ్యామ్ పనులను గత ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు.

యుద్ధ ప్రాతిపదికన కాఫర్‌డ్యామ్ ఎత్తు పెంచామని చెప్పారు. చంద్రబాబు అనాలోచని నిర్ణయాలు, తొందరపాటు చర్యలతో పోలవరం ప్రాజెక్టులో సమస్యలు తలెత్తాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిధులు సకాలంలో నిధులు విడుదల చేయకపోయినా ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి అంబటి రాంబాబు చెప్పారు.

# మిషన్ లైఫ్ ఆన్‌లైన గ్రీన్ టాక్ సిరీస్ - జ్ఞాన్ విజ్ఞాన్ ఔర్ హమ్ పేరుతో గ్రీన్ టాక్స్ సిరీస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: మిషన్ లైఫ్ అవగాహనా కార్యక్రమంలో భాగంగా, నాచురల్ హిస్టరీ జాతీయ మ్యూజియం, పర్యావరణం, అడవులు, పర్యావరణ మార్పు మంత్రిత్వ శాఖ 06 నుంచి 10 ఫిబ్రవరి 2023 వరకు ఐదు రోజుల పాటు జ్ఞాన్ విజ్ఞాన్ ఔర్ హమ్ పేరుతో గ్రీన్ టాక్స్ సిరీస్‌ను నిర్వహిస్తోంది. ఫిబ్రవరి 6న దేశం నలుమూలల నుంచి వచ్చిన ఇతర విద్యార్థులతో కలిసి జమాల్‌పూర్, ఫజీల్‌పూ బద్లీ (హర్యానా)కు చెందిన విద్యార్థులు డిజిటల్ లైబ్రరీల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ పరిశోధనా సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు ఉపన్యాసాలను ఇస్తున్నారు. తదనంతరం విద్యార్థుల సందేహాలను తీరుస్తూ ముచ్చటిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పర్యావరణానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహనను సృష్టించే లక్ష్యంతో నిర్వహిస్తున్నారు.

# అందరి భాగ్య సామ్యంతోనే అభివృద్ధి సాధ్యం:డాక్టర్ గోలి మోహన్



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి): అందరి భాగ్య సమయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని డాక్టర్ గోలి మోహన్ అన్నారు. శుక్రవారం వేములవాడ నియోజకవర్గం కొనరావుపేటమండలం,మరిమడ్ల గ్రామంలో శివాలయం ఆవరణలోనిర్వహించినటువంటి శివ స్వాముల ఉత్సవానికి డాక్టర్ గోలి మోహన్ హాజరయ్యారు. ముందుగా గ్రామ సర్పంచ్, గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు గోలి మోహన్ కు స్వాగతం పలికారు.

తదంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామంలో చదువుకున్న యువత అలాగే మహిళలు ఉపాధి లేక ఉన్నారని వారికి మీరు ఏదైనా దారిచూపించాలని కోరారు. అనంతరం డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఈ మరిమడ్ల గ్రామాన్ని అన్ని విధాల ఆదుకుంటానని యువతకు రైతులకు మహిళలకు అండగా ఉంటానని మాటిచ్చారు గ్రామంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం తో పాటు గ్రామ ప్రజలు గోలి మోహన్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ

# పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న అది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి): కొనరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాల కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆది శ్రీనివాసు ను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఆలయ కమిటీ అధ్యక్షులు దూర్ల నారాయణ కుల పెద్దలు వారి వెంట మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా చింతపంటి రామస్వామి జిల్లా కార్యదర్శి చందనగిరి గోపాల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాందాల లింబయ్య,కాశి రామ్,మంగలి పల్లి శంకర్, శ్రీనివాస్ రెడ్డి, నిత్యానందం, ధర్మేందర్,లింబయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# డి ఎస్ సఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.




రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మండలం అగ్రహారం లో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం డి ఎస్ ఫ్ డిప్లొమా స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ అధ్వర్యంలో లో

డి ఎస్ ఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నగునూరి హరీష్ కుమార్ మాట్లాడుతూ. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి డి ఎస్ ఫ్ ముందు నిలబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, కళాశాల యాజమన్యం, డి ఎస్ ఎఫ్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నగునూరి అభినయ , రాపెల్లి లావణ్య, శ్రావణ, శ్రావణీ, డి ఎస్ ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు×

# సిరిసిల్లాకు చెందిన గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడి కొత్త ఈ-బైక్ "ARQ"ను ఆవిష్కరించిన మంత్రి కెటి రామారావు





రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ (EV) ఎలక్ట్రిక్ వెహికల్ స్టార్టప్ అయిన గ్రావ్టన్ మోటార్స్ తన కొత్త మోడల్ "ARQ" ఇ-బైకు IT పరిశ్రమలు మరియు MA & UD మంత్రి శ్రీ కే టీ రామారావు సమక్షంలో ఆవిష్కరించింది. 'ARQ' అనేదిBIONIC డిజైన్, పూర్తి హెల్మెట్ బూట్ స్పేస్ మరియు స్వాప్ చేయగల బ్యాటరీ సిస్టమ్తో కూడిన వాహనం.ఇ-బైక్ను ఆవిష్కరించిన సందర్భంగా గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు ఉ సీఈఓ అయిన పరశురామ్ పాకా మాట్లాడుతూ, "ఇలాంటి సందర్భంలో నేను సిరిసిల్ల స్థానికుడిని అయినందుకు గర్వంగా భావిస్తున్నాను. గౌరవనీయులైన మంత్రి కే టీ రామారావు గారు గ్రావ్టన్ మోటార్స్ కొత్త ఇ-బైక్ను ఆవిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఇది ఖచ్చితంగా EV మార్కెట్లో గేమ్ ఛేంజర్గా మారుతుంది. గ్రావ్టన్ మోటార్స్కు నిరంతరం మద్దతు ఇస్తున్నందుకు డైనమిక్ కేటీఆర్గారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇ-మొబిలిటీ వీక్ అనేది ఆయన నాయకత్వంలో తెలంగాణా యొక్క ఇఎ స్వీకరణ ఉద్యమంలో ఒక చారిత్రాత్మక సంఘటన. కేటీఆర్ గారి నాయకత్వంలో, సిరిసిల్ల మరియు తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండి చాలా మంది యువత వివిధ రంగాలలో పారిశ్రామికవేత్తలుగా మారడానికి ప్రేరణ పొందుతున్నారు" . గ్రావ్టన్ మోటార్స్ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన భారతదేశపు అతిపెద్ద ఇఎ ర్యాలీలో పాల్గొంది మరియు పీపుల్స్ ప్లాజాలో తమ ఉత్తేజకరమైన బైక్ విన్యాసాల ద్వారా ఇఎ ప్రియులను ఆకట్టుకుంది. భవిష్యత్ తరాలకు సుస్థిర జీవనాన్ని పెంపొందించేందుకు తెలంగాణ ఈ-మొబిలిటీ వీక్ కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీ జరిగింది.

# మార్చిలో జీఎస్ఎల్వీ మార్క్-3 ప్రయోగం: ఇస్రో చీఫ్ సోమనాథ్

శ్రీహరికోట, ఫిబ్రవరి 10: ఆంధ్రప్రదేశ్లోని శ్రీహరికోట నుంచి ఇవాళ ఇస్రో మూడు శాటిలైట్లను నింగిలోకి పంపింది. ఎస్ఎస ఎల్వీ-డీ2 రాకెట్ ఆ ఉపగ్రహాలను విజయవంతంగా మోసుకెళ్లింది. ప్రయోగం సక్సెస్ అయిన తర్వాత ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్ మీడియా తో మాట్లాడారు. సరైన కక్ష్యలో శాటిలైట్లను పంపాలని, ఈ ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో ఆయన మూడు శాటిలైట్ టీమ్లకు కంగ్రాట్స్ తెలిపారు. ఎస్ఎస్ఎల్వీ-డీ1లో ఎదురైన సమస్యలను పరిష్కరించి, డీ2 ప్రయోగం సక్సెస్ అయ్యేలా చూశామన్నారు.

జీఎస్ఎల్వీ మార్క్ త్రీ రాకెట్ ప్రయోగం కోసం ఇక ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. ఆ రాకెట్ ద్వారా వన్వెబ్ ఇండియాకు చెందిన 236 శాటిలైట్లను ప్రయోగించనున్నారు. ఆ లాంచ్ కోసం ప్రిపేరవుతున్నట్లు ఆయన వెల్లడించారు. మార్చిలో ఆ ప్రయోగం జరగనున్నట్లు ఆయన తెలిపారు. రీయూజబుల్ లాంచ్ వెహికిల్కు చెందిన పరీక్ష కూడా చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ల్యాండింగ్ సైట్ చిత్రదుర్గ వద్ద పనులు జరుగుతున్నట్లు తెలిపారు. గగన్యాన్ ప్రోగ్రామ్కు చెందిన అనేక డెవలప్మెంట్ కార్యక్రమాలు కూడా ఈ ఏడాది నిర్వహించనున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు.

# మహేశ్వరంలో ఢీసీఎంను ఢీకొట్టిన కారు.. నలుగురు దుర్మరణం

హైదరాబాద్, ఫిబ్రవరి 10:రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. మహేశ్వరం సమీపంలోని తుమ్మనూరు గేటు వద్ద గురువారం రాత్రి వేగంగా దూసుకొచ్చిన కారు.. డీసీఎంను ఢీకొట్టింది. దీంతో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

మృతులను నాగర్కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పోతేపల్లికి చెందిన కేశవులు, యాదయ్య, శ్రీను, లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామస్వామిగా గుర్తించారు. హైదరాబాద్లో జరిగి ఓ శుభకార్యంలో వంటచేసి తిరిగి ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సంస్థాగత నిర్మాణంపై కమలం పార్టీ ప్రత్యేక దృష్టి

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: సాధారణ ఎన్నికల ఏడాది కావడంతో కమలం పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోంది. ఇప్పటికే కాషాయ పార్టీ కసరత్తు కూడా ప్రారంభించింది. తెలంగాణ లో అధికారం దక్కించుకోవాలనే పట్టుదలతో బీజేపీ ప్రత్యేక వ్యూహాలు రచిస్తోంది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో రూపొందించిన త్రిముఖ వ్యూహం విజయవంతం కావడంతో ఇక్కడ కూడా అమలు చేయాలని కాషాయ నేతలు భావిస్తున్నారు. ఇందుకోసం పోలింగ్ బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ దశల్లో సమావేశాలు, భారీ బహిరంగసభలు తలపెట్టారు. 10 ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు బీజేపీ ప్లాన్ సిద్ధం చేశారు. స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ తర్వాత 119 నియోజకవర్గాల్లో పబ్లిక్ మీటింగ్స్ తర్వాత 10 ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్ చేస్తున్నారు. బహిరంగ సభలకు ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి అమిత్షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగితో పాటు ఇతర జాతీయ నేతలను ఆహ్వానిస్తామని తెలంగాణ బీజేపీ చెబుతున్నారు. ఈనెల 25 నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ పర్యటించనున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పల్లెలకు ఇచ్చిన నిధులను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై చైతన్యం చేసేందుకు 10 నుంచి 25వ తేదీవరకు నియోజకవర్గంలో నిర్వహించనున్న స్ట్రీట్కార్నర్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు అధిష్టానం పిలుపునిచ్చింది.

**15 రోజుల్లో 11వేల వీధి సభలకు తెలంగాణ బీజేపీ ప్లాన్**

15 రోజుల్లో 11వేల వీధి సభలకు తెలంగాణ బీజేపీ మాస్టర్ప్లాన్ సిద్ధం చేసింది. రేపు (శక్రవారం) నుంచి 15 రోజుల పాటు శక్తి కేంద్రాల పరిధిలో కార్నర్ మీటింగ్స్ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. తొలిరోజు రాష్ట్రవ్యాప్తంగా 800 కార్నర్ మీటింగ్స్కు ప్రణాళికలు రచించారు. కూకట్పల్లిలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ సికింద్రాబాద్లో కేంద్రమంత్రికిషన్రెడ్డి, సనత్నగర్లో ఎంపీ లక్ష్మణ్, ఉప్పల్లో ఎమ్మెల్యే రఘునందన్రావు, వరంగల్ వెస్ట్లో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జగిత్యాలలో ఎంపీ అర్వింద్, మునుగోడులో చింతల రామచంద్రారెడ్డి, మహబూబ్నగర్లో డీకే ఆరుణ కార్నర్ మీటింగ్స్లో పాల్గొంటారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, కేంద్ర పథకాలపై నేతలు ప్రసంగించనున్నారు. రెండోదశలో మండలం యూనిట్గా ప్రజాగోస-బీజేపీ భరోసా పేరిట బైక్ర్యాలీలు 15 రోజుల పాటు నిర్వహిస్తారు. ఇక, మూడోదశలో అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో బహిరంగసభలు ఏర్పాటుచేస్తారు. 15 రోజుల్లో వీటిని పూర్తిచేసి, ఆ తర్వాత జిల్లా స్థాయిలో సభలు నిర్వహిస్తారు. మూడు, నాలుగు పార్లమెంటు నియోజకవర్గాలను కలిపి ఒక క్లస్టర్గా బీజేపీ గుర్తించింది. రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజకవర్గాలను నాలుగు క్లస్టర్లుగా విభజించింది. జిల్లాస్థాయిలో బహిరంగసభలు పూర్తయిన తర్వాత క్లస్టర్ స్థాయిలో భారీ సభలు ఏర్పాటుచేయనుంది.

# సింగరేణికి గనులు ఎందుకివ్వరో ఈటల కేంద్రాన్ని నిలదీయాలి : కేటీఆర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: సింగరేణి గనులు ఎందుకివ్వరో కేంద్రాన్ని నిలదీయాలంటూ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్కు రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి కేటీఆర్ చురకలంటించారు. రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చల్లో సింగరేణిపై ఈటల చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'సింగరేణికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నాలుగైదు మైన్స్ ప్రైవేటు వ్యక్తులకు కాకుండా సింగరేణితో మైనింగ్ చేయించాలి ఈటల రాజేందర్ అన్నారు. ఆయన బీజేపీ పార్టీలో ఉన్నారు, ఆ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్నది. ఆయన మాట్లాడే ప్రతీమాట సంయమనం, ఆలోచించి.. ఒకటి రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం విధానం ఏంది? కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుంది? బొగ్గు గనుల విషయంలో ఏం చేస్తుంది ? ప్రైవేటు వ్యక్తుల విషయంలో ఏం చేస్తుంది? దిగుమతి బొగ్గు విషయంలో ఏం చేస్తుందో అవగాహన ఉందని అనుకుంటున్నా' అన్నారు.

'ప్రధాని హైదరాబాద్కు వచ్చే ముందు యశ్వంత్ సిన్హా రాష్ట్రపతి అభ్యర్థిగా ఇక్కడకు వస్తే శాసనసభ సభ్యుల సమావేశం పెట్టి సీఎం కేసీఆర్ నాటిగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్రం రాష్ట్రాలు, డిస్కంలకు ఉత్తరాలు రాసి దేశీయ బొగ్గును కొనవద్దని చెప్పింది. 25శాతం ఖర్చయితే మాత్రం కూడా దాన్ని పక్కనబెట్టి విదేశాల నుంచి ఖచ్చితంగా దిగుమతి చేసుకోవాలని, నాలుగు రెట్లు విలువైన బొగ్గును దిగుమతి చేసుకోవాలని ఎవరి కోసం ? ఎవరి ప్రయోజనం కోసం చేసింది చెప్పాలి. ప్రధాని ఆస్ట్రేలియాకు పోగానే ఆయన దోస్తుకు పెద్ద బొగ్గు గని రెండునెలల్లోనే వస్తుంది. ఇండోనేషియాకు ప్రధాని పోగానే.. నెల రోజుల్లోనే మళ్లీ దోస్తుపోగానే బొగ్గు గనులు వస్తయ్. ఇవాళ దేశంలో ఏం జరుగుతుందో వారి మనసుకు కూడా తెలుసు. ఒకరి కోసం పని చేసే ప్రభుత్వం ఇక్కడ లేదు. బొగ్గు గనుల కోసం ఆవేదన చెబుతున్నారు. కేంద్రం

ఆధీనంలోని కోల్ ఇండియా కంటే సింగరేణి మెరుగైన ఫలితాలు సాధిస్తున్న మాట వాస్తవం కాదా?.. 'సింగరేణి ఆధ్వర్యంలో పని చేస్తున్న జెన్కో, బొగ్గు ఉత్పత్తి కేంద్రాలు 91.6 శాతం పీఎల్ఎఫ్తో భారతదేశంలో ప్రైవేటు విద్యుత్ కేంద్రాలు, కోల్ ఇండియా సంస్థల కంటే అత్యధిక పీఎల్ఎఫ్ సాధిస్తూ వరుసగా ఆరుసార్లు అవార్డు సాధించడం వాస్తం కాదా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

విశాఖ ఉక్కును ఎందుకు అమ్మాల్సి వచ్చింది?

'ఇవాళ కొంత మంది వారి ప్రభుత్వాలు పల్లకీ మోస్తుండవచ్చు, పెద్ద వాళ్లను చేస్తుండవచ్చు. ప్రపంచంలో ఒక వ్యక్తి కుబేరుడైన దేశమంతా బాగుపడ్డది అనుకోవచ్చు, కానీ మేము అట్ల అనుకుంటలేం. ఈటల హృదయానికే తెలుసు ఏం జరుగుతుందో దేశంలో.. ఎవరి వల్ల.. ఎవరి ఒత్తిడితో అవసరం లేకుపోయినా బొగ్గు దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇస్తున్నది. జాగ్రత్తగా ఆలోచించి మాట్లాడాలి. ఆ పార్టీ విధానం, ఆ పార్టీ విధానంలో లోపాలు, ఎవరి కోసం పని చేస్తుందో ఆలోచించి సంయమనం మాట్లాడాలి. ప్రైవేటీకరణ చేసే ఆలోచన మాకు లేదు.. కేంద్రమంత్రిని అడిగిన ఆయన చెప్పండి.. ప్రధాని స్వయంగా చెప్పారని ఈటల రాజేందర్ చెబుతున్నారు. మరి ఇవాళ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని తుక్కుకింద అమ్ముతున్నది ఎవరు కేంద్ర ప్రభుత్వం కాదా?.. ఏ కారణంతో అమ్మాల్సి వస్తుంది విశాఖ ఉక్కు. మొదట గనులు అలాట్ చేయకుండా మొదట కట్ చేస్తారు. 'మొదట ఆక్సిజన్ కట్ చేస్తరు. కట్ చేసినంక ఆఖరికి పేషెంట్ సిక్ అయ్యాడని అమ్మేస్తరు'.. ఇదిగూడ ఇదే కథ' అంటూ విమర్శించారు.

గుజరాత్కు ఇస్తరు.. తెలంగాణకివ్వరు ఎందుకు?

'విశాఖ ఉక్కును తుక్కుకింద అమ్మే క్రమంలో ప్రభుత్వ విధానం అనుసరించిన విధానం.. గనులు ఇవ్వకుండా నష్టాల్లో పడిందని, దివాళా తీసిందని ఓ బోర్డు తగిలించి.. ఓ కుక్కను చంపేముందు పిచ్చికుక్క అని ముద్రేసినట్లు అదే వ్యూహంతో సింగరేణి విషయంలో కేంద్రం అవలంభిస్తుంది. గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్కు గనులు నామినేషన్ బేసిస్ ఇస్తరు.. తెలంగాణ సింగరేణికి ఎందుకు ఇవ్వరు? మీకింత చిత్తశుద్ధి ఉంటే.. కేంద్రాన్ని నిలదీసి అడగండి. గుజరాత్కు ఎందుకు ఇస్తున్నరు? తెలంగాణకు ఎందుకు ఇవ్వరని అడగండి. అలాగే విశాఖ ఉక్కును ఎందుకు అమ్ముతున్నరో అడండి.. గనులు ఎందుకివ్వకుండా నిర్వీర్యం చేశారని అడండి. ఇక్కడ ప్రేమకురిపిస్తూ.. కేంద్రంలో చేతల్లో ఇంకోలా చేస్తే మా పార్టీని, మీ నాయకత్వాని తెలంగాణ ప్రజలు, సింగరేణి కార్మికులు ఎట్టిపరిస్థితుల్లో ఆమోదించరు.. అంగీకరించరు' అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీలు ఎమ్మెల్యే



ఖమ్మం, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి): మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్న దివంగత ఉదయ్ కుమార్ కుమారుడు డాక్టర్ నరేన్, డాక్టర్ సాయి షిరిణి దంపతులకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వారి వివాహం గుంటూరు జిల్లా మంగళగిరిలో ఈ నెల 8వ తేదీన జరుగగా, ఖమ్మం మమతా వైద్య కళాశాల ఆవరణలో శుక్రవారం మధ్యాహ్నం విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీలు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యే వెంకట వీరయ్యలు వధూవరులకు పుష్పగుచ్చాలిచ్చి ఆశీర్వదించారు. అలాగే, మంత్రి అజయ్ కుమార్ తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# హత్య కేసులో నిందితులు అరెస్టు

## - సీఐ కిరణ్ కుమార్ ను అభినందించిన డిఎస్పి




రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం నర్సింగాపూర్ లో రెండు రోజుల క్రితం దారుణ హత్యకు గురైన రాణవేణి గణేష్ హత్య కేసులో నిందితులను పోలీసులు పట్టుకొని రిమాండ్ కు తరలించారు.రుద్రంగి మండల కేంద్రానికి చెందిన రాణవేణి గణేష్ ను రెండు రోజుల క్రితం నర్సింగాపూర్ లో బంధువుల ఇంట్లో కారం పొడి చల్లి గొడ్డలితో కత్తితో అతికిరతకంగా నరికి చంపిన కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు పట్టుకొని వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి ఎదుట హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.మృతి చెందిన గణేష్ భార్య స్వప్నను ప్రేమ వివాహం చేసుకొని మానసికంగా శారీరికంగా చిత్రహింసలు పెట్టి వేధించడంతో పాటు మరో కొంతమంది మహిళలతో అక్రమ సంబంధమే గణేష్ హత్యకు దారితీసిందని డీఎస్పీ నాగేంద్ర చారి వివరాలను వెల్లడించారు.. హత్య జరిగిన రెండు రోజుల్లోనే నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించడంలో చందుర్తి సీఐ కిరణ్ కుమార్ ను డీఎస్పీ అభినందించారు... డిఎస్పి నాగేంద్ర చారి మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం వాటిల్లే విధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు .

# ఖమ్మం కళాపరిషత్కు నూతన కార్యవర్గం

## - నూతన కార్యదర్శిగా వేల్పుల విజేత



ఖమ్మం, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కళారంగానికి కీర్తి కెరటంగా వెలుగొందుతూ 1970లో స్థాపించబడి ఆనాటి నిర్వహిస్తూ ఖమ్మం నగరానికి అనేక మంది సినీ నాటక రంగ దిగ్గజాలను రప్పించి సాంస్కృతిక రంగ వికాసానికి తనవంతు కృషిచేస్తూ ఖమ్మంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న "నెల నెలా... వెన్నెల"లో భాగస్వామిగా సహకారం అందిస్తున్నది. "ఖమ్మం కళాపరిషత్" వి.వి.అప్పారావు అధ్యక్షతన సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వి. వి. అప్పారావు, అధ్యకులుగా డా. నాగబత్తిని రవి, కార్యదర్శిగా వేల్పుల విజేత, కోశాధికారిగా వి.వి.ఎస్. గిరిరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. నూతన కార్యదర్శిగా ఎన్నికైన వేల్పుల విజేత మాట్లాడుతూ....60 సంవత్సరాల చరిత్ర కలిగిన "ఖమ్మం కళాపరిషత్"కు కార్యదర్శిగా ఎన్నికైనందుకు గర్వంగా ఉందని తనపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ కళారంగ వైభవానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో "నెల నెలా... వెన్నెల" అధ్యక్ష కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్రావు, అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్, పాల్గొని వి.వి.ఎస్. గిరిరావు వందన సమర్పన చేశారు.

# అఖిల భారత దళిత రచయితల సమ్మేళనానికి శిఖామణికి ఆహ్వానం

హైదరాబాద్, ఫిబ్రవరి 10:సాహిత్య అకాడమి, న్యూ ఢిల్లీ నిర్వహణలో రెండు రోజుల పాటు ఢిల్లీ లో జరగనున్న 'ఆల్ ఇండియా దళిత్ రైటర్స్ మీట్ 'లో పాల్గొనేందుకు ప్రముఖ తెలుగు కవి,విమర్శకులు, కవి సంధ్య పత్రిక సంపాదకులు, డా. శిఖామణి కి ఆహ్వానం అందింది. ఫిబ్రవరి 20,21తేదీలలో ఢిల్లీ లో జరిగే అఖిల భారత దళిత రచయితల సమ్మేళనంలో భాగంగా జరిగే బహుభాషా కవి సమ్మేళనా ల్లో,శిఖామణి ఒక సదస్సుకు అధ్యక్షత వహించడం తో పాటు, తన స్వీయ దళిత కవితలు తెలుగు, ఇంగ్లీషు భాషల్లో చదువుతారు. ఈ మేరకు కేంద్ర సాహిత్య అకాడమి కార్యదర్శి డా. కృత్తివెంటి శ్రీనివాసరావు నుండి తనకు లేఖ అందినట్టు శిఖామణి ఒక ప్రకటనలో తెలియ చేశారు.

శిఖామణి కి ఆహ్వానం పట్ల దళిత రచయితల వేదిక, ఆంధ్ర ప్రదేశ్ అభినందనలు తెలియ చేసింది.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.